# “నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము”

## మత్తయి 17:14-20; మార్కు 9:14-29; లూకా 9:37-43, పరిశీలన

దేవునితో తమ నడక విషయంలో సతమతమైన అనేకులతో నన్ను నేను సరిపోల్చుకొనవచ్చు. నిరాశచెందిన ఏలీయాతో నన్ను నేను పోల్చుకొనవచ్చు (1 రాజులు 19:10). తన పని ఎక్కువ భాగం ఫలింపకయే పోయిందని విలపించిన యిర్మీయాతో నన్ను నేను పోల్చుకోవచ్చు (యిర్మీయా 9:1; 13:17). తాను ఆలోచింపకమునుపు తరుచుగా మాట్లాడిన పేతురుతో నేను పోల్చుకొనవచ్చు (లూకా 9:33). ఇలా నన్ను నేను పోల్చుకునే వారి జాబితాలో అందరికి పైనున్న ఈ పని వాని తండ్రితో నన్ను నేను పోల్చుకొనవచ్చు; అతడిలా అన్నాడు: “నమ్ముచున్నాను; నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము” (మార్కు 9:24). తన కుమారుని బాగుచేయుమని అతడు ప్రభువును వేడుకొనినప్పుడు, క్రీస్తు అతనికి యిలా బదులిచ్చారు: “నమ్మువానికి సమస్తము సాధ్యము”లే (మార్కు 9:23). అప్పుడు ఆ మనిషి –“నమ్ముచున్నాను, నాకు అపనమ్మక ముండకుండ సహాయము చేయుమని బిగ్గరగా చెప్పెను.”

క్రైస్తవ్యానికి విశ్వాసమనేదానికంటె ఎక్కువ కేంద్రమైయున్న అంశం మరొకటి లేదు – విశ్వాసం బలపరచడంకంటె ఎక్కువ కీలకమైన అవసరత మరొకటి లేదు. పౌలు యిలా వ్రాశాడు:

> సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన – నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది (రోమా 1:16, 17).

“విశ్వాసము (మూలమైన) వలననైన నీతి మొదటినుండి చివరివరకు” అని NIVలో ఉంది, దేవుని నీతి విశ్వాసంతో ఆరంభమై అంతమౌతుంది” అని New Century Version అంటుంది.

“విశ్వాసము లేకుండ దేవునికి యిష్టుడైయుండుట అసాధ్యము” (హెబ్రీ. 11:6ఎ). విశ్వాసము ద్వారా కృప చేతనే మనము రక్షింపబడియున్నాం (ఎఫెసీ. 2:8ఎ). క్రైస్తవ జీవిత విధానాన్ని “వెలి చూపుతో గాక విశ్వాసముతో” నడుచుకొంటాం (2 కొరింథీ. 5:7). అపవాదినుండి మనలను కాపాడు కవచము విశ్వాసమే (ఎఫెసీ. 6:16). “లోకమును జయించిన మన విజయము విశ్వాసమే” (1 యోహాను 5:4బి). మన

విశ్వాసానికి కలుగు చివరి "ఫలము" "ఆత్మ" "రక్షణ" (1 పేతురు 1:9).

విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను ఆలోచించినప్పుడు, "నమ్ముచున్నాము, మాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుమని" బిగ్గరగా అనవలసివస్తుంది! ఆ మనవి తొలిగా చేసిన మనిషిని గూర్చిన మన పఠనంలో, మన విశ్వాసాన్ని బలహీన పరచే విషయాలను మనం ఆలోచిస్తాం. అన్నిటికంటె ఎక్కువగా, విశ్వాసం ఎలా బలపరచ బడుతుందో మనం నేర్చుకోగోరతాం.

## విశ్వాసపు పరీక్ష

## (మత్తయి 17:14-18; మార్కు 9:14-27; లూకా 9:37-43)

ఈ కథ ఆరంభమందు, ప్రభువైన యేసు, పేతురు, యాకోబు, యోహానులు రూపాంతరపు కొండపైనుండి దిగివచ్చారు – సమాధానమను శిఖరాగ్రమునుండి సంఘర్షణ అను లోయలోనికి దిగివచ్చారు. అది జీవితమంటే, అలాగు దేవుడు యిష్టపడ్డాడు. పేతురువలే మనము ప్రభువుతో కూడా శిఖరాగ్రం మీద ఉండగోరుతాం (మత్తయి 17:4) కాని, ప్రజలు – సమస్యలు ఉండే స్థలములో జీవితం జీవించాలి.

తక్కిన తొమ్మిది మంది అపొస్తలులను విడిచిపెట్టిన స్థలానికి ప్రభువును ఆయన ముగ్గురు శిష్యులును వచ్చి చేరుకున్నప్పుడు, "కొందరు శాస్త్రులు వారితో వాదించుచున్నట్టు కనబడింది" (మార్కు 9:14). యేసు యొక్క యోగ్యతలను ఆయన పరిచర్యల చట్టబద్ధతను వారు ప్రశ్నిస్తున్నట్టున్నారు. ఆ తర్కాన్ని చూస్తూ కూతూహలముతో కూడిన గుంపు, ఒక యాక్సిడెంట్ (హఠాత్తు) దృశ్యాన్ని నేడు తిలకించ కూడిన జనంలా నిలిచియున్నారు.[1]

### బలహీనమైన బాలుడు

సమస్యను గురించి ప్రభువు అడిగి తెలుసుకున్నారు (మార్కు 9:16). ఆయనకు పరిస్థితి అర్థమయ్యింది. హీనపరచబడిన తన అపొస్తలుల యొద్దనుండి దృష్టిని ఆయన తన వైపు మళ్లించగోరారు. ఒక మనుష్యుడు జన సమూహంలోనుండి ముందుకు వచ్చాడు. క్రీస్తు పాదముల ఎదుట పడి అతడు యిలా మనవి చేశాడు: "ప్రభువా, నా కుమారుని కరుణించుము" అని అడిగాడు (మత్తయి 17:15ఎ).

ఆ మనిషి కుమారుడు – ఏకైక కుమారుడు (లూకా 9:38) – రోగియై మిక్కిలి బాధపడుతున్నాడు: వినను, మాటలాడను శక్తిలేకయున్నాడు[2] (మార్కు 9:17, 25). అతడు దయ్యము పట్టినవాడై యున్నాడు (మత్తయి 17:18; లూకా 9:39, 42). "అది ఎక్కడ వానిని పట్టునో అక్కడ వానిని పడద్రోయును; అప్పుడు వాడు నురుగు కార్చు కొని, పండ్లు కొరుకుకొని మూర్ఛిల్లును" (మార్కు 9:18; లూకా 9:39). ఆ దయ్యాన్ని బట్టి తరుచుగా అగ్నిలోను, నీళ్లలోను పడును (మత్తయి 17:15; మార్కు 9:22).[3]

ఆ తండ్రి దానిని "చాంద్రరోగమన్నాడు" (మత్తయి 17:15). ప్రాచీన కాలపు మూఢ నమ్మకాన్నిబట్టి, చంద్రుడు పట్టి ఈలాటి వాటిని కలిగిస్తాయని వారి నమ్మకం. చంద్రుడు అనే మూలానికి luna అనే లాటిన్ పదంనుండి "lunatic" పిచ్చివాడనే

అక్షరార్థమైన తర్జుమా చేయవచ్చు. ఇలా పిచ్చివాడిలా చేసింది ఏదో అసాధారణమైన బుద్ధివలన జరిగింది కాదు.[4] కాని దయ్యము పట్టినందువలన జరిగిన కార్యములే (మత్తయి 17:18; మార్కు 9:25; లూకా 9:42[5]).

## విసుగుచెందిన బోధకుడు

తన ఎదుట ఉన్న దృశ్యాన్ని బట్టి ప్రభువు కలతచెందారు: తొందర కలిగించే గుంపు, రణతత్పర శాస్త్రులు, నిస్పృహ చెందిన తండ్రి అక్కడ నిలిచియున్నారు. "విశ్వాసములేని మూర్ఖ తరమువారాలారా, మీతో నేనెంత కాలము ఉందును? ఎంతవరకు మిమ్మును సహింతును?"[6] అనడంలో అరుదైన మానవత్వాన్ని ఆయనలో కనుగొంటాం (మత్తయి 17:17ఎ)[7] "మీతో నేనెంతకాలము ఉందును?" అని ఆయన అనడం మనం వినినప్పుడు, ఈయన శరీర భారమును, తండ్రితో కూడ ఉండాలనే ఆయన కోర్కెను మనం కనుగొంటాం. "ఎంత కాలము మిమ్మును సహింతును?" అని అడగడం మనం విన్నప్పుడు, శరీరంలో పరపక్షద్వేషంచే పెనవేయబడి మానవులకు సమాచారం తెలుపుటలో విసుగు చెందిన స్థితిని మనం చూస్తున్నాం.

"విశ్వాసము లేని మూర్ఖ తరము వారలారా," అనేది ఆ శ్రోతలలో ఒక భాగానికి చెందిన వారికి వర్తిస్తుందని కొందరు సూచిస్తారు, వారిలో ఎవరిని వదలినట్టు నాకు ఏ హేతువు కన్పించదు: విశ్వాసం లేని శాస్త్రులు, దిక్కు తోచని విశ్వాసంగల జనసమూహం, లోప భూయిష్టమైన విశ్వాసముగల ఆయన శిష్యులు, కదిలింపబడిన తండ్రి ఒక్క చోట కూడియున్నారు.[8] వీరందరు "అవిశ్వాసులైన ... తరమువారు," వారు మనం జీవిస్తున్న లోకంలోని జనులవంటివారు.

యేసు మానవ విశ్వాసంలోని పేదరికమును బట్టికాక, దేవుని కృపామహదైశ్వర్యాన్ని బట్టి ఆ బిడ్డ తండ్రి మొరకు బదులిచ్చాడు[9] (ఎఫెసీ. 1:7 చూడు). "నీ కుమారుని ఇక్కడికి తీసికొని రమ్మని (ప్రభువు) చెప్పెను" (లూకా 9:41బి; మత్తయి 17:17బి; మార్కు 9:19బి చూడు).

## తప్పు పట్టుతున్న తండ్రి

వారు ఆ బాలుని యేసు వద్దకు తెచ్చుచుండగా, దయ్యము ఆ బాలుని మూర్ఛలో పడవేసింది. "దయ్యము ఆయనను చూడగానే, వానిని విలవిలలాడించెను గనుక వాడు నేలమీదపడి నురుగు కార్చుకొనుచు పొర్లాడుచుండెను" (మార్కు 9:20). ఆ బాలుని స్థితిని గూర్చి ప్రభువు వాని తండ్రిని విచారించారు (మార్కు 9:21) – అది ఆయన తెలిసికోవాలనే ఉద్దేశంతో కాదు, క్రీస్తు లేకపోయినట్టయితే కలిగే నిస్సహాయ స్థితిని తండ్రినుండి తెలుసుకోవాలనే తండ్రి మాటలు ముగిసాయి: "ఏమైనను నీవలననైతే మా మీద కనికరపడి [10] మాకు సహాయము చేయుమనెను" (మార్కు 9:22బి).

"ఏమైనను నీవలననైతే" అనే అతని పలుకులు క్రీస్తు ప్రభువు కండ్లను ప్రకాశించేలా చేశాయని నేనంటే అందులో ఎక్కువ సమాచారాన్ని చొప్పించానని నేను తలంచను (మార్కు 9:23ఎ). ప్రభువు తన కుమారుని స్వస్థపరచుననే నిరీక్షణతో అతడు

వచ్చియుంటాడు. అయినా, శిష్యులు ఆ పని చేయలేక పోవడం, అందులో శాస్త్రులు వారిని ఎదిరించడం వంటివి-అతని విశ్వాసాన్ని నీరు కార్చి వేశాయి. అతని విన్నపము అనుమానంతో మలినమయ్యింది: "ఏమైనా నీవలననైతే" అనే కడకు అతడు వచ్చి చేరుకున్నాడు.

"నమ్మువానికి సమస్తమును సాధ్యము" అని ప్రభువు తెలిపారు (మార్కు 9:23బి). శక్తివంతముగా చేయబడిన ఈ ప్రతిపాదనను గూర్చి రెండు విషయాలు గమనించాలి. ఒకవైపు, ఈ ప్రతిపాదనను గూర్చి రెండు విషయాలు గమనించాలి. ఒకవైపు ఈ ప్రతిపాదనకు కొన్ని యోగ్యతలు అవసరమని అనేకులు అర్థం చేసికుంటారు. విశ్వాసవీరులకు పరిమితిలేని, షరత్తులులేని శక్తులు ఉంటాయనడం అర్థరహితం. ఒకవైపు మానవ విశ్వాసం ఏమి సాధించగలదో దాన్ని మనం పరిమితి చేయనవసరం లేదు. "నిరాశా ధోరణితో దేనిని సమీపించడమైనా, దానిని నిరీక్షణలేనిదిగా చేయడమే ఔతుంది; విశ్వాసపు భావనతో దేన్ని సంధించడమైనా, అది సాధ్యమైనట్టు చేసికొనడమే ఔతుంది."[11] "సాధ్యమైన భావన యొక్క అవసరతను" ఆయన తెలుపుతున్నారు అని విలియం బార్క్లే వ్రాశాడు.[12]

"నమ్మువానికి సమస్తమును సాధ్యము" అని క్రీస్తు చెప్పిన వెనువెంటనే, "-నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము" అని అతడు బిగ్గరగా చెప్పాడు (మార్కు 9:23బి, 24). "నా విశ్వాసము ఎలా ఉండాలో అలాగు లేదనేది నిజం, అయితే దాన్ని బట్టి నా కుమారునికి సహాయం చేయకుండ మానకుము, దయచేసి వానికి సహాయము చేయుము" అన్నట్టు వాని విన్నపంలో గుప్తమైయుంది!

## విశ్వాసమును -ప్రేరేపించిన ప్రదర్శన

యేసు ఆ బాలుని వైపు తిరిగి,[13] "మూగవైన చెవిటి దయ్యమా, వానిని వదలి పొమ్ము, ఇక వానిలో ప్రవేశింప వద్దని నీకు ఆజ్ఞాపించుచున్నానని చెప్పి ఆ అపవిత్రాత్మను గద్దించెను"[14] (మార్కు 9:24). ఆ దయ్యము నెమ్మదిగా వదలి పోలేదు. "అప్పుడు అది కేకవేసి, వానినెంతో విలవిల లాడించి వదిలిపోయెను" (మార్కు 9:26ఎ). "ఓడిపోయిన శత్రువు యొక్క పనికిరాని కోపము" ప్రదర్శింపబడిందని R. Alan Cole పిలిచాడు.[15] చివరిగా, గత్యంతరంలేక ఆ దయ్యము "వదలిపోయెను" (మార్కు 9:26బి).

ఆ బాలుడు చచ్చినవానివలె కదలిక లేకుండ పడిపోయాడు "వాడు చచ్చినవానివలె ఉండెను గనుక అనేకలు-చనిపోయెననిరి" (మార్కు 9:26సి). "అయితే యేసు చెయ్యిపట్టి వాని లేవనెత్తగా వాడు నిలువబడెను" (మార్కు 9:27). "ఆ బాలుని తన తండ్రి కప్పగించిన"[16] (లూకా 9:42). తరువాత విశేషమైన గడియ వచ్చింది. మనుష్యులు అపజయంపాలయ్యారు, కాని క్రీస్తుకు అపజయం కలుగలేదు. ఈ సందర్భాన్ని గూర్చి బర్టన్ కఫ్‌మన్ యిలా వ్రాశాడు.

> నిత్యత్వంలోనికి కాలాంతం వరకు నిలిచే ప్రవచనమిది. తరాలు లేచి ప్రభువును నిరాకరింపవచ్చు; అవిశ్వాసులు దైర్యం తెచ్చుకొని గర్విష్టులు కావచ్చు; ప్రభుయొక్క

> శిష్యులు సయితము ఆత్మ సంబంధమైన కార్యములను అలక్ష్యం చేయుటవలన, జీవిత సమస్యలను ఎదుర్కొనడానికి శక్తిహీనులై యుండవచ్చు; కాని క్రీస్తును, పరిశుద్ధమైన ఆయన విశ్వాసమును ఎల్లవేళలా విజయవంతంగా నిలచియున్నాయి. "పాతాళలోక ద్వారములు" నిలువనేరవు ...[17]

మరోసారి క్రీస్తు తన తండ్రిని మహిమపరచారు. "అందరు దేవుని మహాత్త్వమును చూచి ఆశ్చర్యపడిరి" అని వ్రాయబడియుంది (లూకా 9:43).

## విశ్వాసము యొక్క శక్తి

## (మత్తయి 17:19-21; మార్కు 9:28, 29)

యేసును ఆయన శిష్యులును ఒంటరిగా ఉన్నప్పుడు, "మేమెందుచేత దానిని వెళ్లగొట్టలేక పోతిమని అడిగిరి" (మత్తయి 17:19; మార్కు 9:28లను చూడు[18]). వారు నిజంగానే ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అపవిత్రాత్మల మీద ఆయన వారికి అధికారమిచ్చి, దయ్యములను వెళ్లగొట్టుడని ప్రత్యేకించి ఆయన వారికి తెలిపాడు (మత్తయి 10:1, 8; మార్కు 6:7ను చూడు). ఇది వారు యింతకు ముందు చేశారు (మార్కు 6:13ఎ). గనుక, వేదనపడుతున్న తండ్రి వారియొద్దకు వచ్చినప్పుడు, "ప్రస్తుతం యేసు యిక్కడ లేరు; అయితే కంగారు పడకు; దాన్ని మేము బాగుచేస్తాములే! నీ కుమారుని మాయొద్దకు తీసికొనిరా" అని వారు చెప్పియుండవచ్చు, ఆ దయ్యాన్ని పారద్రోలడానికి మరల మరల ప్రయత్నం చేసినప్పుడు వారిలో ఎదుగుతున్న తొందరను నేను వీక్షించగలను.

### విశ్వాసపు లేమి

వారి ప్రయాసలు ఎందుకు విఫలమయ్యాయో ప్రభువు యిలా సూచించారు: "మీ అల్ప విశ్వాసముచేతనే"[19] (మత్తయి 17:20ఎ). అపొస్తలులకు కొంత విశ్వాసం ఉండియుండాలి లేకుంటే, ఆ బాలుని బాగుచేయ ప్రయత్నించియుండరు; అయితే ఏదో విధంగా, వారి విశ్వాసము లోపంగా కన్పించింది. "మీకు ఆవగింజంత విశ్వాస ముండినయెడల ఈ కొండను చూచి[20] ఇక్కడనుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని (ప్రభువు) వారితో అనెను"[21] (మత్తయి 17:20బి[22]).

ప్రభువు యొక్క పర్వత ఉదాహరణ అనేకులను ఆకర్షించి ఆశ్చర్యపరచింది. విశ్వాసంతో ప్రార్థించడం అనే దాని ప్రాముఖ్యతను నొక్కి పలకడానికి క్రీస్తు యిదే ఉదాహరణను ఉపయోగించారు (మత్తయి 21:21, 22; మార్కు 11:22-24).[23] ఒక కొండను దాటివెళ్లి నీళ్లను చేదుకొని తెచ్చే స్త్రీ సంఘటన నాకు జ్ఞాపకం వచ్చింది. ఈ లేఖన భాగం చదివిన తరువాత, "దేవా, నేను నమ్ముతున్నాను! నీవు ఆ కొండను తొల గించుము" అని ఆమె ప్రార్థించిందట! ఆమె ప్రార్థన ముగించిన పిమ్మట, "నేను కనిపెట్టినట్టు, యిది యింకా యిక్కడే ఉందే!" అని ఆశ్చర్యాన్ని వ్యక్తపరచిందట, ఆమె ప్రార్థన నిజంగా విశ్వాసపు ప్రార్థనయై యుండదు.

అక్షరార్థంగా. భౌతికంగా దీన్ని మనం ఆలోచన చేస్తే ఈ లేఖన భాగానికి మనం అన్యాయం చేసినవారమై యుంటాం. భౌతికమైన కొండలను పెకలించడానికి ప్రభువైన యేసు గాని ఆయన అపొస్తలులుగాని ఎన్నడు ప్రయత్నించలేదు. ప్రభువు యొక్క ఆత్మ సంబంధమైన కార్యాక్రమంలో అలాటి అద్భుతానికి ఎక్కువ అవసరముండదు.

క్రీస్తు కాలంలో పర్వతాలు సాధారణంగా భాషా విశేషణాలుగా ప్రయోగమయ్యేవి. ప్రజలకు బాగుగా ఎరుకైన పెద్ద వస్తువు కొండ. "పర్వతమంత పని క్రింద అణిగి పోతున్నా"నని లేక "గోరంతలను కొండంతలు చేస్తున్నారని" మనం ఉపయోగిస్తాం.

యూదుల మధ్య, "పర్వతములను పెకలించడం" అనేది ఆటంకాలను తొలిగించడం అనే భావనతో (యెషయా 40:4; 49:11; 54:10) దాట జాలని అడ్డులను తొలిగించడాన్ని సూచించడానికి రబ్బీలు ఈ పదాన్ని వాడేవారు.[25] మత్తయి 17లో యిదే భావనతో అది ఉపయోగింపబడింది. "పర్వతాలను కదిలించడం" అంటే బలీయమైన సమస్యలను ఎదుర్కొనడమని చెప్పవచ్చు. దీన్ని గ్రహించు. కలుషము అనే బండనైనా పర్వతానైనా పెకలించడం మన జీవితాన్నడ్డుకుంటున్న పర్వతాలను కదలించాలను కున్నవాళ్లకు చిన్నపిల్లల ఆటలాంటిది. నాకొక గునపాన్ని, సరియైన పరికరాన్ని ఇవ్వు. సమయ నిబంధన చేయకు. నేనెలాంటి పర్వాతాన్నైనా ఇట్టే కదిలిస్తాను. కాని మనిష్యత్వం అనే జీవన దృశ్యం నిలిచిన కొండల్ని కదిలించడానికి నాకా ధైర్యం ఉండదు.

అపొస్తలులు అటు తరువాత బాధ, హింస అనే పెద్ద పర్వతాల నెదుర్కున్నారు (మత్తయి 5:11; అపొ. 8:1, 3). భూమినుంచి చెలరేగే రాళ్లగుంపు నెదుర్కొగలరనే హామి వారికక్కరలేదు. వాళ్ళను నిరాశపరచడానికి సాతాను ఉద్దేశించి పంపిన మనిషి చేత తయారైన పర్వతాలను యేసు కృపచేత తొలగించుకోగలమన్న సత్యాన్ని వారు తెలుసుకోవాలి.

ఆవగింజంత విశ్వాసమున్నట్టయితే, ఏలాటి సమస్యను, కష్టాన్ని అయినా వారు జయించగలరనే సంగతిని క్రీస్తు తన శిష్యులకు అభయమిస్తున్నారు. ఆవగింజ అనేది అతి చిన్న విత్తనాలలో ఒకటైయుంది. అతి చిన్నవైన వాటికి గురుతుగా క్రీస్తు ఆవగింజను ఉపయోగించేవారు (మత్తయి 13:31; లూకా 13:19; 17:5, 6). మత్తయి 17:20లో అతి చిన్నదైన ఆవగింజకును అతి పెద్దదైన కొండకును మధ్య వ్యత్యాసాన్ని ఆయన చూపారు. విశ్వాసం యొక్క మహత్తరమైన శక్తిని ప్రభువు ఈ విధంగా నొక్కి పలుకుతున్నారు.

ఏదియెలాగున్నా, ఆవగింజను ఆయన ఉదాహరణగా ఉపయోగించినప్పుడు కేవలం ఆయన సైజునే ఉద్దేశింపలేదు. "ఆవగింజంత విశ్వాసము" అనే పదం ఉపయోగింప బడినా, దాని సైజు ఆది భాషలో ఆ భావన లేదు. "ఆవగింజవంటి విశ్వాసము" అని గ్రీకులో ఉంది. మనకు ఉండవలసిన విశ్వాసాన్ని గూర్చి పలు లక్షణాలతో యిది సంబంధం కలిగియుంది. ఉదాహరణకు,

- ఆవగింజ చిన్నదే గాని నిజమైనది.
- ఆవగింజ చిన్నదే గాని జీవం కలిగినది. మన విశ్వాసం కూడ అలాగే

సజీవమైయుండాలి (యాకోబు 2:26).

- ఆవగింజ చిన్నదే, అయితే అందులో గొప్ప శక్తి దాగియుంది (లూకా 13:19 చూడు).
- ఆవగింజ చిన్నది, బలహీనమైనదే, కాని భూమియొక్క బలాన్ని అది యిష్టపూర్వకముగా[26] అంగీకరించి ఆవరించుకుని ఉంటుంది.

నాల్గవ గుణలక్షణము అతి ప్రాముఖ్యమైనది. మన విశ్వాస ప్రమాణం మన విశ్వాస లక్ష్యం కంటె ముఖ్యమైనది కాదు. “నేను సమస్తము చేయగలను” అని పౌలు అన్నాడు (ఫిలిప్పీ. 4:13ఎ). “నమ్మువానికి సమస్తము సాధ్యమన్నట్టు” యిది వినిపిస్తుంది (మార్కు 9:23బి). పౌలు ప్రతిపాదనలోని చివరి భాగాన్ని గమనించు: “నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను” (ఫిలిప్పీ. 4:13). మనకు బలమిచ్చేది విశ్వాసం కాదు. మనం ఎవరియందు విశ్వసిస్తున్నామో ఆయనే. నీవు రోడ్డుపై నడుచుకొంటూ, ఒక నదిని దాటే వంతెన వద్దకు వచ్చావనుకుందాం. అది నిన్ను సపోర్టు చేయగలదని (మోయగలదని) నీవు విశ్వసింపనట్టయితే, నీవు దానిని దాటవు. అయినా, నీవు దాన్ని దాటేటప్పడు, నీవు వంతెన మీద విశ్వాసంతో దాటుతావు కదా? నేను చెప్పేపాయింటు నీకు అర్థమయ్యిందనుకుంటాను: ఎవరియందు మనం విశ్వాసముంచుతున్నాము అనే దాని కంటె మన విశ్వాసపు పరిమాణము ఎంత అనే దానిమీద అక్కర కలిగియుందాం.

“నమ్మువానికి సమస్తము సాధ్యమే” అనే ప్రభువు యొక్క ప్రతిపాదనను “దేవునికి సమస్తము సాధ్య”మనే తరువాతి ప్రకటనతో కలిపి ఆలోచించవలసియుంటుంది (మత్తయి 19:26). శక్తియొక్క మూలంనుండి కాక శక్తి వేరుగా ఉండే అవకాశంలేదు. పౌలు యిలా వ్రాశాడు: ‘‘నేను నమ్మిన వాని ఎరుగుదును ... నేను ఆయనకు అప్పగించినదానిని ... కాపాడగలడని రూఢిగా నమ్ముచున్నాను” (2 తిమోతి 1:12). “ఎవనియందు నమ్మికయుంచానో ఆయనను నేనెరుగుదును ...” అని హూగో మెక్కార్డ్ తర్జుమా చేశాడు.[27]

## ప్రార్థనలో జాప్యం

అపొస్తలులకు ప్రభువు యిచ్చిన జవాబులో ఉన్నదాని నంతటిని, మార్కు దాఖలు చేసిన విధంగా మన మనస్సులో ఉంచుకోవాలి. ఆ లేఖికుని ప్రకారము, తాము ఆ దయ్యాన్ని ఎందుకు వెళ్లగొట్టలేకపోయామని వారడిగినప్పుడు, ప్రభువు యిలా జవాబిచ్చారు: “–ప్రార్థన వలననే గాని మరి దేనివలననైనను[28] ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యము”[29] (మార్కు 9:29). ఈ ప్రతిపాదనను (వేరుచేసి) ఒంటరిగా చేసినట్టయితే, “అపవిత్రాత్మను వెళ్లగొట్టుటకు ప్రయత్నించినప్పుడు, వారు ప్రార్థన చేయలేదు గనుక వెళ్లగొట్టలేక పోయారనే భావం కలుగుతుంది. అయినా, కథను రివ్యూ చేసినట్టయితే, ఆ దయ్యాన్ని వెళ్లగొట్టక ముందు ప్రభువు ప్రార్థనను ఉచ్చరించలేదని నీవు చూస్తావు. ఏదియెలాగున్నా, ఆ దయ్యం బాలుని విడిచి పొమ్మని ఆయన ఆజ్ఞాపింపకముందు, ఆ ముందటి రాత్రి దేవుని ప్రార్థించడంలో ఆయన కాలం గడిపారు (లూకా 9:28 చూడు).

ప్రార్థనకు సంబంధించిన అక్కడ ప్రస్తావనలో, అపొస్తలులు ప్రార్థనను సాధారణంగా అలక్ష్యం చేసినట్టు సూచింపబడింది. ప్రార్థన అంటే ఆశ్చర్య కార్యములు జరిగించేలా పలికే "గారడి పలుకులు" కావు; విశ్వానికి సృష్టికర్తయైనవాని మీద మనం ఆధారపడుతున్నదాని గుర్తింపే ప్రార్థన. ఆపొస్తలులు వెళ్లగొట్టలేక పోవడానికి కారణం, దేవుని మీదనుండి దయ్యము వెళ్ల గొట్టగల తమ సామర్థ్యం మీదికి వారు తమ విశ్వాసాన్ని మార్చుకొన్నట్టు అనేకమంది రచయితలు ఒప్పింపబడ్డారు. "దేవునిపై ఎరిగియున్న నమ్మిక యుంచడం కంటె, తమయందు మితిమీరిన నమ్మికను"[30] వారు కనుపరచినట్టు John Franklin Carter సూచించాడు. శక్తి తమ్మును విడిచిందన్న సంగతి ఎరుగక, సంసోను వలె వారు యుద్ధానికి వెళ్లారు (న్యాయాధి. 16:20)

ఈలాటిది మనలో ప్రతి ఒక్కనికి ఎంత సులభంగా సంభవించవచ్చు! దేవుడు మనకు ఈవులను ప్రసాదిస్తాడు, మన ప్రయాసలను ఆశీర్వదిస్తాడు. ఆలోచించగల మన శక్తి, నిర్ణయాలు తీసికోగల మన జ్ఞానం, జరిగించగల మన సామార్థ్యం అనేవాటి మీద నమ్మికయుంచడానికి ఎక్కువకాలం పట్టదు, అలాటిది సంభవించినప్పుడు, ఆత్మసంబంధమైన విపత్తు దూరంగాలేదు!

నిప్పు మంటగా మండాలంటే, దాన్ని ఎడతెగక పోషిస్తుండాలి.[31] బ్యాటరీ శక్తి యిస్తూనే ఉండాలంటే, దీనిని మాటిమాటికి చార్జి చేస్తూ ఉండాలి. ఆత్మ సంబంధమైన జీవితం బలీయంగా ఉండాలంటే, దేవునితో తనకున్న సంబంధాన్ని ఎడతెగక సరిక్రొత్తదిగా చేసికోవాలి! "దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును" (యాకోబు 4: 8ఎ). ప్రవక్తయైన యెషయా యిలా వ్రాశాడు: "యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతనబలము పొందుదురు. వారు పక్షిరాజువలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచి పోవుదురు" (యెషయా 40:31).

## విశ్వాసమునకు మూలము

కథను సర్వే చేసియుండగా, వ్యక్తిగతమైన వర్తింపుల కొరకు కొద్దిక్షణాలు తీసికొందాం.[32]

### అనుమానానికి మూలములు

ఈ వర్ణనలో ప్రత్యేకంగా కన్పించే మొదటి విషయం - ఆ బాలుని తండ్రి, అపొస్తలులతో పాటు తమ విశ్వాసంతో పోరాడుతున్న పలువురు యిందులో ఉన్నారు. ప్రజలు నేడును తమ విశ్వాసంతో పోరాడేవారున్నారు. కొన్ని కారాణాలు మన లేఖన భాగంలోనే కన్పిస్తాయి.

***చెడుగు సమస్య.*** మొదటి కారణం ఏమైయుండవచ్చునంటే, ప్రజలు అనుమానించడానికి, మంచివారికి చెడు జరగడం వారు చూచియుంటారు. ఈ సంఘటనలో, భయంకరంగా బాధింపబడడానికి ఆ బాలుడు చేసినది ఏదియు ఉన్నట్టు సూచింపబడలేదు. చెడు సంగతులు మంచివారికి ఎందుకు సంభవిస్తాయనే దానికి

వెంటనే వచ్చే జవాబు ఏదియులేదు.[33] అయితే మన స్టడీలో రెండు విషయాలు గుర్తింప తగినవైయుంటాయి: 1. అంతంలో, ప్రతిదీ మేలు కొరకే మారిపోతుంది, 2. ఈ సందర్భాన్ని క్రీస్తు తన తండ్రిని ఘనపరచడానికి వినియోగించుకున్నారు (లూకా 9:43).[34]

***శిష్యుల శక్తిహీనత***. వారు ఎక్కడ విజయం సాగించవలసియుందో, అక్కడే అపొస్తలులు పతనమయ్యారు లేక విఫలులయ్యారు. క్రైస్తవుల బలహీనతల చేత ప్రజలు కొన్నిసార్లు భ్రమలో పడిపోతారు. మన నమ్మిక మనుష్యులయందు కాదని వారు గ్రహించవలసినవారై యుంటారు. మనుష్యులు తప్పక మనలను నిరాశపరచుతారు, కాని తన్ను ఆశ్రయించినవారిని ఆయన విడిచిపెట్టువాడు కాడు (కీర్తన. 9:10).

***లోకం చేసిన దాడి***. *శిష్యులు విఫలులైనందుకు మాత్రమే కాదు.* శాస్త్రుల యొక్క దాడివలనను ఆ బాలుని తండ్రి విశ్వాసం బలహీనపరచబడింది. అనుమానాన్ని వ్యక్తపరచడానికి అపవాదికి వేలకొలది మార్గాలున్నాయి – యిది జనసమూహం మీద వ్యతిరేకమైన ప్రభావాన్ని కనుపరచుతుంది. సందేహ వాదుల సమాచారానికి మనం చెవులు మూసుకోవాలి, నిశ్చయమైన – సువార్తికుల సందేశానికి చెవులు విప్పాలి.

***వ్యక్తిగత సత్యం***. *ప్రభువు యొక్క గద్దింపుతో*, ఆ బిడ్డ తండ్రి స్వయపరీక్షను చేసుకొని తన విశ్వాసము యొక్క బలహీనతను ఒప్పుకొన్నాడు. మనతో మనమే యథార్థవంతులంగా ఉండినట్టయితే, మనమేమైయుండాలో ఆలా లేమని గుర్తిస్తాం. ఈ వాస్తవం తక్కిన వాటన్నిటికంటెను మనలో కొందరిని ఆటంకపరచుతుంది. నిరుత్సాహము నిరాశపరచి, అనుమానాన్ని పుట్టిస్తుంది. ముందుగా చేసిన ఒక ప్రతిపాదనను ప్రధానంగా గమనించు: ఆ బిడ్డ తండ్రి యొక్క విశ్వాసం లేమివలన బదులియ్యలేదు, కాని ఆయన కృప యొక్క మహదైశ్వర్యాన్ని బట్టియే బదులిచ్చారు. నీవు నిరాశపడినప్పుడు ఆ సత్యాన్ని గట్టిగా పట్టుకొనియుండు.

ఇతర విషయాలు అనేకులకున్న విశ్వాసంవలన కార్యాలను చూపుతాయి. అవి మన మీదకూడ వాటి ప్రభావాన్ని కనుపరచియుండవచ్చు. Writer John Westerhoff నాలుగు రకాలైన విశ్వాసపు విధానాలను గూర్చి తెలియజేశాడు,[35] వాటిని మనం విశ్వాసపు అంతస్థులుగా ఆలోచించియుండవచ్చు: (1) అనుభవించెడి విశ్వాసం–పసివారి విశ్వాసము. తమ తల్లిదండ్రుల యొద్దనుండియు యితరుల యొద్దనుండియు వారు అనుభవించే విశ్వాసము. (2) సంబంధము కలిగియున్న విశ్వాసము.[36] పెద్ద పిల్లలు, కొందరు పెద్దలు కలిగియుండే విశ్వాసం, ఇతరులతో సంబంధం కలిగియున్నందున కలిగే విశ్వాసము. (3) పరిశోధించు లేక వెదకు విశ్వాసము, ప్రశ్నలడిగే విశ్వాసం, వ్యక్తిగత విశ్వాసంగా మార్చబడ పోరాడే విశ్వాసము (4) స్వంతమైన విశ్వాసము, మూడవ అంతస్థును మించిన విశ్వాసమైయుంది. 70 శాతం జనులు రెండవ అంతస్థును దాటరని చెప్పబడింది. ఆ వ్యక్తి జీవితంలో, తన విశ్వాసాన్ని కదిలించడానికి ఏదో యొకటి సంభవించి ప్రభువుతో తనకున్న బాంధవ్యాన్ని అతడు విడిచి పెట్టేలా చేస్తుంది.[37]

ఈ తీర్మానాలతో నీవు ఏకీభవించినా లేకున్నా, విశ్వాసం పెరగాలని మాత్రం అంగీకరించగలం – మరియు మనలో ఎక్కువమంది చాలా ఎక్కువగా ఎదుగవలసి యుంటుంది. ఆ బిడ్డ తండ్రి యొక్క మాటలు మనలను యింకా వెంటాడుతూ ఉంటాయి:

"నమ్ముచున్నాను, అపనమ్మకముండకుండ సహాయము చేయుము."

**విశ్వాసపు మూలాలు**

"అవిశ్వాసము" ఎలా సహాయాన్ని పొందుతుంది? మన విశ్వాసాన్ని పెంచేది ఏది? అయినా ఉలికిపడేలా చేసే పాయింటు ఏమంటే – ఆ బిడ్డ తండ్రిలా మనం దాని అవసరతను గుర్తించాలి, కాని అక్కడనుండి మనం ఎక్కడికి వెళ్లాలి? మన లేఖన భాగాన్ని వినియోగించి, విశ్వాసము యొక్క మూలాలను పరిశోధించుదాం.

***నేర్చుకొనుట.*** యేసు దయ్యాన్ని వెళ్లగొట్టడంలో ఉన్న ఒక కారణం, ఆయనకు ఎదురైన అవిశ్వాసాన్ని తిప్పికొట్టడం. ఆ బాలుడు బాగుపడినప్పుడు, "అందరు దేవుని మహాత్మ్యమును చూచి ఆశ్చర్యపడిరి" (లూకా 9:43ఎ). అద్భుతములు చేస్తూ, క్రీస్తు నేడు మన మధ్య నడచుటలేదు, అయితే ఆయన ఆశ్చర్య కార్యములను తెలిపే దైవప్రేరేపితమైన రికార్డు మన మధ్యనున్నది. ఇందును గూర్చి యోహాను యిలా వ్రాశాడు,

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడియున్నవి (యోహాను 20:30, 31).

మన విశ్వాసం పెంచబడుటకు నిశ్చయమైన మార్గం– లేక మన విశ్వాసం ఎలా ఎదగాలనే దానికి నిశ్చయమైన జవాబు –"వాక్యాన్ని పఠించు, అందులో ప్రత్యేకించి క్రీస్తును గూర్చిన వాక్యాన్ని పఠించు." తన మరణానికి ముందు రాత్రి అపొస్తలుల కొరకును, "వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచు వారందరికొరకును" క్రీస్తు ప్రార్థించారు (యోహాను 17:20). "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" అని పౌలు వ్రాశాడు (రోమా 10:17) "క్రీస్తును గూర్చిన మాట" అంటే, "క్రీస్తును గూర్చిన సందేశమువలన" అని అర్థమిస్తుంది.[38] నీ విశ్వాసం పెరగాలని నీకు కోర్కె ఉంటే, అను దినము దేవుని వాక్యాము చదువు (అపో. 17:11; 2 థెస్స. 2:15).

***జీవించుట.*** తలనిండా తెలివి ఉన్నంత మాత్రాన అది సరిపోదు. విశ్వాసము నిజమైనదియు సజీవమైనదియునై యుండాలంటే, (ఆవుగింజను గుర్తుంచుకో), అది సజీవమైనదైయుండాలి. క్రియల మూలముగా విశ్వాసము పరిపూర్ణంచేయబడుతుందని యాకోబు తెలిపాడు (యాకోబు 2:22). క్రియలు లేని విశ్వాసం వ్యర్థం (యాకోబు 2:20) మరియు "ప్రాణము లేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసము మృతము" అని యాకోబు అన్నాడు (యాకోబు 2:26).

ఏమియు చేయక యుండడానికి బలహీనమైన విశ్వాసము సాకుగా ఉపయోగింప కుండునట్లు జాగ్రత్తపడుము. మనము నిష్ప్రయోజనమైన దాసులమైయున్నా, (లూకా 17:10), మనం యింకను సేవచేయవలసినదే (మత్తయి 20:26). మనం ఎలా ప్రార్థించాలో ఎరుగని వారమైనను (రోమా 8:26), మనం ప్రార్థించవలసిందే (1 థెస్స. 5:17). అలాగే, మన విశ్వాసము కొంచమైనా, అది తప్పక పని చేయవలసిందే.

వ్యాయామమువలన కండరాలు పెరుగుతాయి, అలాగే మన విశ్వాసం కూడా!

మనము సవాలను ఎదుర్కొనినప్పుడు, ఈ పరిస్థితిలో మన విశ్వాసం ఏమి చేస్తుందో అడిగి అలా చేయాలని కొందరు సలహా యిచ్చారు. "నేను ఈ రోజున ఒక విశ్వాసిగా జీవిస్తాను" అనే స్థిరత్వంతో ప్రతి దినాన్ని ఆరంభించాలి!

***విడిచిపెట్టుట, ఆనుకొనియుండుట.*** ఇతర సలహాలు కూడా యివ్వవచ్చు. విశ్వాసాన్ని పాడుచేసే దాన్ని మనం వదులుకోవాలి [39] విశ్వాసాన్ని పెంపు చేసేదాన్ని మనం పెంచాలి, విశ్వాసాన్ని నిర్మించే సంబంధాలను మనం ప్రోత్సహించాలి (1 కొరింథీ. 15:33; 2 తిమోతి. 1:5లను చూడు) విశ్వాసాన్ని పెంపొందించే సందేశంతో మన మనస్సులు నింపబడాలి (ఫిలిప్పీ. 4:8). దేవుని సమీపించడానికి మనం చేయగలదాని నంతటిని మనం జరిగించాలి (యాకోబు 4:8), ఆయన మీద ఆనుకొనడం నేర్చుకోవాలి (కీర్తన. 37:5).[40] మన ప్రార్థనా జీవితం బలపడుటయందు యిది పని చేస్తుంది[41] (ఎఫెసీ. 1:18; యూదా 20) మరియు లేఖనాలను ధ్యానించుట అనే ప్రాచీన కళను మనం అలవరచుకోవాలి.[42] వాక్యాన్ని గూర్చి ఆలోచించడంలో కాలం గడపాలి (కీర్తన. 1:2). దేవుడు మనకొరకును (కీర్తన. 143:5) యితరుల కొరకును ఏమీ జరిగించారో ఆలోచించు. ఈ జాబితాను పొడిగింపవచ్చు.[43]

## ముగింపు

నీ విశ్వాసాన్ని పరీక్షించుకొనేలా ఈ పాఠము నీకు సవాలుగా నిలిచియుందని నా విశ్వాసం. ఎక్కువ ప్రాముఖ్యమయ్యిందేమంటే – నీ విశ్వాసాన్ని బలపరచు కొనడానికి నీకు ప్రోత్సాహం కలిగిందని నా ప్రార్థన. నేడో రేపో నీవు నేను క్రమము అని పర్వత శిఖరంనుండి చిందరవందరతో కూడిన లోయలోనికి దిగివచ్చే అవకాశం మనకందరికి ఉంది. బలీయమైన వ్యక్తిగత విశ్వాసాన్ని పెంచుకునే స్వాధీనం నీ జీవితంలో తప్పి పోయేవరకు వేచియుండకు. నీ విశ్వాసం బలపరచుకోవలసిన సమయం యిదే, క్రీస్తు పేతురుకొరకు చేసిన ప్రార్థన ఎట్టిదో నీకొరకు నా ప్రార్థనయు అట్టిదే; "నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని" (లూకా 22:32).

ప్రభువునందు నీవు నమ్మికయుంచుతున్నావా? ఆలాగైనట్టయితే, నీ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకో (మత్తయి 10:32; 1 తిమోతి 6:12; 1 యోహాను 4:15; యోహాను 12:42). నీ పాపముల క్షమాపణ నిమిత్తము నీవు బాప్తిస్మము పొందకయుంటే, నీ విశ్వాసాన్ని ఒప్పుకొని, నీ విశ్వాసాన్ని వ్యక్తపరచడంగా ముంచడం పొందు (అపొ. 2:36–38; మార్కు 16:15,16; గలతీ. 3:26, 27). నీ జీవిత కాలమంతా యికను ప్రభువునందు గడుపవచ్చు (ఎఫెసీ. 2:13), నీ విశ్వాసాన్ని పెంచుకోవచ్చు.

## నోట్సు

"ఆవగింజంత విశ్వాసము" అనే పేరును పెట్టుకోవచ్చు, ఆవగింజల పొట్లాన్ని ప్రదర్శన కొరకు నీవు ఉపయోగించవచ్చు. నీ శ్రోతలు ఆలకించి జ్ఞాపకం ఉంచుకు

నేలా పాయింట్లు కార్డుల మీద వ్రాసి పంచవచ్చు. చిన్న ఆవ గింజను ప్రతి కార్డుకు టేపుతో అతికించవచ్చు.

నీ శ్రోతలకు దయ్యం పట్టిన ఈ బాలుని సంగతి బాగా ఎరుకైయుంటే, ఈ కథను రివ్యూ చేసి, వర్తింపు భాగంలో ఎక్కువ కాలం గడపవచ్చు: సందేహం పుట్టించేది ఏది, విశ్వాసాన్ని పుట్టించేది ఏది.

---

సూచనలు

[1]"వెంటనే జనసమూహమంతయు ఆయనను చూచి, మిగుల విభ్రాంతి నొంది ఆయన యొద్దకు పరుగెత్తికొని వచ్చారు" అని మార్కు 9:15 అంది. ఇది రూపాంతరపు కొండమీద జరిగిన దాని ప్రభావంవలన కలిగింది కాదు. అక్కడ జరిగింది ప్రస్తుతానికి రహస్యంగానే ఉంచవలసి యుండింది (మార్కు 9:9). అంత త్వరలో ప్రభువు తిరిగి వస్తారని వారు ఎదురు చూడనందున కావచ్చు. [2]ఆ బాలుడు కేకలు వేయగలడు కాని (లూకా 9:39), మాట్లాడ లేడు. ఆ బాలుడు "బాగయ్యాడు" (మత్తయి 17:18); స్వస్థపరచబడ్డాడు (లూకా 9:42). [3]ఎక్కువ యిండ్లకు నేల నడిమన నిప్పుల కుంపటి ఉండేది, ఎక్కువ జలాశయాలకు వంచనలు లేకుండా ఉండేయి. అందువలన ఆయనకూడ నిప్పులోను నీళ్లలోను పడవేయబడుతుండేవాడు. ఆ దయ్యము యొక్క ఉద్దేశము అతని కుమారుని చంపాలని (మార్కు 9:22); ఆ బాలుని బాధించాలనేది ఆ దయ్యపు పనియై యుంది. దయ్యము ఉండడానికి సజీవమైన వ్యక్తి కావలసియుండవచ్చు. (మత్తయి 8:31; మార్కు 5:12; లూకా 8:32 పై ఈ సంచికలో చూడు). [4]Charles B. Clayman, medical ed., *The American Medical Association Home Medical Encyclopedia,* vol. 1, s.v. "Epilepsy." [5]దైవ ప్రేరేపితులైన వారు ఆ బాలునికి దయ్యము పట్టినదన్నారు. [6]"ఎంతకాలం నేను ఈలాటి దానితో సహించేది?" అనే ఆలోచన వచ్చియుండేదే. [7]సంఖ్యా. 14:27; ద్వితీయో. 32:5, 20; కీర్తన 95:10 అనేవాటిని చూడు. [8]అక్కడున్న వారిలో క్రీస్తును ప్రశ్నించకుండ నమ్మింది దయ్యమే ... కాని దాని గూర్చి మనం యింకా మాట్లాడడంలేదు. [9]R. Alan Cole, *The Gospel According to Mark,* rev. ed., Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co.), 216. [10]"మేము" అనే పదాన్ని గమనించు రోగిగా ఉన్న బిడ్డకు తండ్రియైయున్న ఏ తండ్రియైన వాని వ్యాధితో బాధింపబడతాడు. అది కుటుంబమంతటిని బాధిస్తుంది.

[11]William Barclay, *The Gospel of Mark,* rev. ed. (Philadelphia: Westminster Press, 1975), 218. విశ్వాసముంచే వ్యక్తిపై దానికంటే విశ్వాసం యొక్క శక్తిని పెచ్చుగా ఎంచడం కూడదు. [12]Ibid. Barclay quoted the Italian political leader Camillo Benso di Cavour (1810-61). [13]"జనులు గుంపులుకూడి తనయొద్దకు పరుగెత్తి కొనివచ్చిన" సమయంలో యేసు ఈ కార్యము చేసినట్టు మార్కు అన్నాడు (మార్కు 9:25). [14]"వానిలోనికి తిరిగి ప్రవేశింపవద్దనే" ఆయన ఆజ్ఞ వాని తండ్రికి ఊరట కలిగించియుండవచ్చు. [15]Cole, 216. [16]ఈ వచనాన్ని లూకా 7:15తో పోల్చి చూడు. [17]James Burton Coffman, *Commentary on Luke* (Abilene, Tex.: ACU Press, 1975), 186. [18]Mark 9:28 యిలా ప్రారంభమౌతుంది, "ఆయన ఇంటిలోనికి వెళ్లిన తరువాత" దీన్ని బట్టి ఆయన కపెర్నహూమునకు వచ్చియున్నట్టు కొందరు తీర్మానించారు (మార్కు 2:1 చూడు). [19]"మీ అవిశ్వాసమును బట్టి" KJV, "తక్కువదైన మీ విశ్వాసమును బట్టి" అని వేరే తర్జుమాలలో సూచింపబడింది. వారి అల్పవిశ్వాసమును బట్టి ప్రభువు పలు మార్లు తన శిష్యులను మందలించారు (మత్తయి 6:30; 8:26; 14:31; 16:8లను చూడు). [0]యేసు అప్పుడే కొండనుండి దిగి వచ్చారు."ఈ పర్వతము" అనడంలో ఆయన దాన్ని సూచించియుండవచ్చు.

[21]మార్కు 9:23లో ముందటి యిలాటి వాగ్దానం గూర్చిన కామేంట్స్ చూడు. [22]"ఉపవాస, ప్రార్థనవలన తప్ప ఈ విధమైనది పోదు" అని కలుపబడింది. మార్కు 9:29పై ప్రసంగంలో దీనిని చదువుదాం. [23]1 కొరింథీ 13:2లో పౌలు ఈలాటి ప్రయోగాన్నే వినియోగించాడు. [24]మరికొన్ని అలంకారములను గుర్తించవచ్చు. [25]ఈ పదప్రయోగము William Barclay, *The Gospel of Mathew*, rev. ed., vol. 2 (Philadelphia: Westminster Press, 1975), 167లో ఉంది. [26]ప్రకృతి సిద్ధంగా ఆవగింజ ఏమి చేస్తుందో, ఇష్ట పూర్వకంగా మనం అదే చేయాలి. [27]Hugo McCord's *New Testament Translation of the Everlasting Gospel* (Henderson, Tenn.: Freed - Hardeman University, 1988), 207. [28]"ఈ విధమైన" అనే ప్రయోగం కొన్ని దయ్యాలు బలమైనవని సూచిస్తున్నట్టు కొందరు లేఖికులు తలంచుతారు. ఈ బాలుని పట్టిన దయ్యము అంత తేలికగా వానిని విడిచిపెట్టలేదు – వాస్తవమే. [29]"ఉపవాసము"

అనే పదాన్ని KJV చేర్చుతుంది. [30]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 176.

[31]కట్టెల మంటను గూర్చి ఆలోచించు. [32]ఈ విషయం Rick Atchley, "Down in the Valley," ప్రసంగం మీద ఆధారపడింది. [33]దీనిని ఎక్కువగా చర్చించవచ్చు కాని యిప్పుడు ఈ పాఠానికి అవసరం లేదు. [34]మన మార్గాల్లో ఏ కష్టాలు వచ్చినా సిలువ దేవుని ప్రేమను మనకు అభయంగా యివ్వబడుతుంది. చివరికి కీడు జయింపబడుతుందని పునరుత్థానం అభయమిస్తుంది! [35]John H. Westerhoff III, *Will Our Children Have Faith?* (New York: HarperCollins Publishers, 1976), 89-99. అతని పదాలను నేను అప్పుతెచ్చుకున్నాను – అతని భావాలను కాదు. [36]"సంబంధిత విశ్వాసం" అని ఉపయోగించాను. [37]సమాజానికి అవసరమైన రూపంలో ఉపయోగించాం. [38]The New Century Version – "క్రీస్తును గూర్చి వారికి తెలుపుతుంది" అని అంది. [39]శిష్యులు, శాస్త్రులు అనే వారి విశ్వాసలేమివలన ఆ తండ్రి విశ్వాసము చలించినట్టుంది. [40] దేవునిపైగాక శిష్యులు తమపై ఆనుకొనినట్టున్నారు.

[41]విశ్వాసానికి, ప్రార్థనకు మధ్య సంబంధమున్నట్టు లేఖనం చూపుతుంది (మత్తయి 17:20; మార్కు 9:29). [42]"ధ్యానము" అని నేడు పిలిచేది బైబిలులో ఉపయోగించిన "ధ్యానమువంటిది కాదు." [43]ఉదాహరణకు, ఒకడు తన విశ్వాసాన్ని ఒప్పుకొనడాన్ని బట్టి అది నిజమైనదని సూచిస్తుంది.